

గన్నేర్లపల్లి చెంచుకాలనీలో ప్రతిజ్ఞ చేయిస్తున్న జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి

## ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం

**జడ్పీ సీఈఓ ప్రేమ్‌కరణ్‌రెడ్డి**

చందంపేట, నవంబర్ 26: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధమని జడ్పీ సీఈఓ, ఎన్నికల నోడల్ ఆఫీసర్ ప్రేమ్‌కరణ్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గన్నేర్లపల్లి చెంచు కాలనీలో ఓటర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రలోభాలకు గురి కావద్దని అన్నారు. ఓటర్లు తమ ఓటును అమ్ముకోవద్దని కోరారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లు విధిగా తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలన్నారు. అభివృద్ధి చేసి, అందుబాటులో ఉండే వ్యక్తినే ఎన్నుకోవాలని సూచించారు. చెంచుకాలనీ వాసులు తమ సమస్యలను జడ్పీ సీఈఓకు విన్నవించుకున్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎలాంటి చర్యలు తీసుకోలేమని చెప్పారు. ఎన్నికల అనంతరం కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరు కావాల్సి ఉండగా కేంద్ర ఎన్నికల బృందం సాగర్‌కు రావడంతో వారి వెంట కలెక్టర్ ఉండడంతో తాను హాజరైనట్లు తెలిపారు. అనంతరం చెంచుకాలనీ వాసులతో ఎన్నికల ప్రతిజ్ఞ చేయించారు. తాసీల్దార్ రాములు, ఎంపీడీఓ రాములునాయక్, వెలుగు ఏపీఎం బెనర్జీ, ఆర్ఐ నజీరుద్దీన్, ఏపీఎం జయప్రకాశ్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి

చందంపేట, నవంబర్ 26: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలన్నా మరింత పురోగతి చెందాలన్నా బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ఆదివారం మండలంలోని చిత్రియాల, గాగిళ్లాపురం, పెద్దమూల, ముడుదండ్ల, నల్లచెలమూల, పోల్యానాయక్‌తండాతో పాటు గ్రామాల్లో విస్తృత ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫెస్టోను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రాములుగౌడ్, కొండల్‌రెడ్డి, భయ్యా రామకృష్ణ, మహేశ్, మున్నయ్యయాదవ్, దశరథం యాదయ్య, సత్యనారాయణ, ముత్యాలు, పాపయ్య, రామలింగం, సత్యనారి, శ్రీధర్, కాకనూరి పాపయ్య తదితరులు పాల్గొన్నారు.



చిత్రియాలలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష

- బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

మాల్, నవంబర్ 26: తెలంగాణకు సీఎం కేసీఆర్ పాలనే శ్రీరామ రక్ష అని బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చింతపల్లి మండలంలోని హరిజనాపురం, గడియ గౌరారం, కిష్టరాయినిపల్లితో పాటు పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిని చూసి.. మరో అవకాశమివ్వాలని కోరారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అన్నారు. ప్రతిపక్షాల మాటలను నమ్మి మోసపోవద్దని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలకు వారెంటీ లేదని ఎద్దేవా చేశారు. రైతుల సంక్షేమమే సీఎం కేసీఆర్ లక్ష్యమని తెలిపారు. 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ప్రవేశ పెట్టింది బీఆర్ఎస్ పార్టీయే అని అన్నారు. 3గంటలు విద్యుత్ చాలు అన్న కాంగ్రెస్, మోటర్లకు మీటర్లు పెట్టమన్న బీజేపీలకు ఓటేస్తారా... 24 గంటల కరెంట్ అందిస్తున్న బీఆర్ఎస్ ఓటేస్తారని అని ప్రశ్నించారు. 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిందేమీ లేదని ఎద్దేవా చేశారు. మూడో సారి కేసీఆర్ సీఎం కాగానే తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్న బియ్యం పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. పదేండ్లలో సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ప్రగతి బాట పట్టించారని తెలిపారు. కారు గుర్తుకు ఓటేసి తనను అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, కేతావత్ బిల్యా నాయక్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, కిష్టారెడ్డి, సాగర్‌రావు, నరేందర్‌రావుతో పాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



హరిజనాపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బిల్యానాయక్, కంకణాల వెంకట్‌రెడ్డి

## ఎడ్లగడ్డ తండాకు చెందిన 30 మంది యువకులు బీఆర్ఎస్‌లోకి..

డిండి: స్థానిక పంచాయతీ పరిధిలోని ఎడ్లగడ్డ తండాకు చెందిన 30మంది యువకులు ఆదివారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి ఎమ్మెల్యే రవీంద్రకుమార్ బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, గిరమోని శ్రీనివాసులు, గుర్రం రాములు, మేకల కాశన్న, రవిచౌహాన్, పున్నలింగమయ్య, శ్రీనివాస్‌గౌడ్, కలీం తదితరులు పాల్గొన్నారు.



కిష్టరాయినిపల్లిలో ప్రచారానికి హాజరైన జనం



ఎడ్లగడ్డ తండాలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

# కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదు

- ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామల

దేవరకొండ, నవంబర్ 26: దేవరకొండలో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే అర్హత లేదని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సతీమణి శ్యామల అన్నారు. ఆదివారం పట్టణంలో 20వ వార్డులో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చెప్పే ఆరు గ్యారెంటీలు నమ్మి మోసపోవద్దని ప్రజలను హెచ్చరించారు. 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ పేదలకు చేసిందేమీలేదని అన్నారు. దశాబ్దాల వెనుకబాటును తొమ్మిదేళ్లలో రూపు మాపిన ఘనత బీఆర్ఎస్ పార్టీది అని చెప్పారు. కారు గుర్తుకు ఓటేసి అధిక మెజార్టీతో గెలిపించి రవీంద్రకుమార్‌ను నాలుగో సారి ఎమ్మెల్యే చేయాలని ఆమె కోరారు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హన్మంత్ వెంకటేశ్ గౌడ్, నీల రవికుమార్, బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, వనం ప్రభాకర్, గందే అమరేష్, పరిపూర్ణచారి, చేరుపల్లి విజయలక్ష్మి, సత్తార్ తదితరులున్నారు.

### తెలంగాణలో మళ్లీ గెలిచేది బీఆర్ఎస్సే

కొండమల్లేపల్లి: తెలంగాణలో గెలిచేది మళ్లీ బీఆర్ఎస్ పార్టీయే అని జడ్పీటీసీ పస్నూరీ సరస్వతమ్మ ధీమా వ్యక్తం చేశారు. అదివారం మండల కేంద్రంలోని జడ్పీటీసీ నివాసంలోఅంబేడ్కర్ కాలనీకి చెందిన 30 మంది యువత బీఆర్ఆర్ఎస్‌లోకి చేరారు. వారికి ఆమె గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. కాంగ్రెస్, బీజేపీలు ఎవరెన్ని కుట్రలు చేసినా దేవరకొండ ఖిల్లాపై మళ్లీ గులాబీ జెండా ఎగురడం ఖాయమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు రమావత్ దస్రూనాయక్, పస్నూరి యుగేంధర్‌రెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

### ముమ్మరంగా ఎన్నికల ప్రచారం

డిండి : ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ కోసం బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆదివారం డీఎన్‌టీ కాలనీలో ఇంటింటికి వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరరించారు. శ్రీనివాసులు, రాములు, మేకల కాశన్న, శ్రీనివాస్‌గౌడ్, పున్నలింగమయ్య, ఈశ్వర్, జైపాల్‌నాయక్, నిరంజన్ పాల్గొన్నారు.

### సీఎం కేసీఆర్‌కు మళ్లీ పట్టం కట్టాలి

కొండమల్లేపల్లి: మరింత ప్రగతి సాధించాలంటే సీఎం కేసీఆర్‌కు మరోసారి పట్టం కట్టాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, మండల రైతుబంధు అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి అన్నారు. అదివారం మండలంలోని కొల్‌ముంతల్‌పహాడ్, రామునిగుండ్లతండా గ్రామాలో ఇంటింటి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి పస్నూరీ యుగేందర్‌రెడ్డి, మాడ్గుల యాదగిరి, బొడ్డుపల్లి యాదగిరి, యువకులు తదితరులు పాల్గొన్నారు.



డిండిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొండమల్లేపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారితో జడ్పీటీసీ సరస్వతమ్మ



కోల్‌ముంతల్‌పహాడ్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు